అభివృద్ధే మా అజెండా

- మేయర్ రాయన భాగ్యలక్ష్మి
- మూడో సారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన మేయర్
- 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.1,382.54 కోట్ల వీఎంసీ బడ్జెట్‌కు ఆమోదం
- పన్నుల భారం లేని బడ్జెట్ : ఎమ్మెల్యే మల్లాది


మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం


మాట్లాడుతున్న మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్


మాట్లాడుతున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు తాము నిరంతరం శ్రమిస్తున్నామని, గతంలో మాదిరి శంకుస్థాపనలు చేసి వదిలేయకుండా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పనులు ప్రారంభించిన ప్రతి అభివృద్ధి పనిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో వీఎంసీ 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె బడ్జెట్ ప్రసంగం ఇచ్చారు. విజయవాడ నగరపాలక సంస్థలో వైఎస్సార్ సీపీ పాలన చేపట్టిన మూడేళ్లలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, తాము అధికారం చేపట్టిన మూడేళ్ల కాలంలో ప్రజలపై ఎలాంటి పన్నుల భారంలేకుండా బడ్జెట్ సమర్పిస్తున్నామన్నారు.

బడ్జెట్ ఇలా..

2024-25 వార్షిక రివైజ్డ్ బడ్జెట్ మొత్తం రూ.1382.54 కోట్లుగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి ప్రవేశ పెట్టారు. రెవెన్యూ ఆదాయం రూ.820.90 కోట్లు, రెవెన్యూ ఖర్చు రూ.614 కోట్లు అంచనాలు రూపొందించగా ఈ బడ్జెట్ రూ.116 కోట్లు మిగులు బడ్జెట్ అని పేర్కొన్నారు. క్యాపిటల్ ఆదాయం రూ.501.42 కోట్లు, క్యాపిటల్ ఖర్చు రూ.773.53 కోట్లు, డిపాజిట్లు అడ్వాన్స్‌లు ద్వారా కార్పొరేషన్‌కు రూ.48.17 కోట్లు వస్తుంటే లోన్లు రీపేమెంట్లకు రూ.18.12 కోట్లు నిధులు ఖర్చు చేయనున్నామని అన్నారు.

బడ్జెట్ ప్రసంగం ప్రధానాంశాలు :

- కార్పొరేటర్లకు వార్డు అభివృద్ధి పనులకు బడ్జెట్‌లో రూ.20 లక్షలు నిధులు కేటాయింపులు వాటిని రూ.50 లక్షలు చేయాలని సభ్యుల నుంచి వచ్చిన ప్రతిపాదనపై సవరణ తీర్మానం చేశారు. ఒక్కో కార్పొరేటర్‌కు అభివృద్ధి పనుల నిమిత్తం రూ.40 లక్షలు మంజూరు చేస్తూ సవరణ తీర్మానం చేశారు.
- కార్పొరేషన్‌కు పన్నుల వల్ల రూ.349.99 కోట్లు, అసైన్డ్ రెవెన్యూ రూ.45.32 కోట్లు, టౌన్‌ప్లానింగ్ ఇతర ఆదాయాల ద్వారా రూ.68.43 కోట్లు, లైసెన్స్ ఫీజులు, అడ్మినిస్ట్రేషన్ చార్జీలు రూ.25.98 కోట్లు, అమ్మకాలు, అద్దెల ద్వారా రూ.3.22 కోట్లు, మార్కెట్ రెమ్యునరేటివ్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా రూ.43.86 కోట్లు ఆదాయం సమకూరుతుంది. తాగునీటి సరఫరా, యూజీడీ పన్నుల ద్వారా రూ.81.55 కోట్లు, ఇతర ఆదాయాల ద్వారా రూ.202 కోట్లు ఆదాయం సమకూరుతుంది.
- ఇంకా రెవెన్యూ ఖర్చులో సిబ్బంది వేతనాలు రూ.209.70 కోట్లు, నిర్వాహణ ఖర్చుల నిమిత్తం రూ.198.87 కోట్లు ఖర్చు చేయనున్నారు. రిపేర్లు, నిర్వాహణ నిమిత్తం రూ.140.49 కోట్లు, అడ్మినిస్ట్రేటివ్ చార్జీలకు రూ.54.87 కోట్లు, ఇతర ఖర్చులు రూ.10.67 కోట్లు ఈ ఏడాది ఖర్చు చేయనున్నారు.
- క్యాపిటల్ ఆదాయంలో ఏపీ లోకల్ ఏరియా డెవలప్‌మెంట్ స్కీమ్ ద్వారా రూ.1.5 కోట్లు, అర్బన్ రిఫార్మ్ నిధులు రూ.100 కోట్లు, కాలుష్య నియంత్రణ మండలి నుంచి రూ.25 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.60 కోట్లు ఆదాయం సమకూరనుంది.
- అమృత్ పథకం నుంచి రూ.96.57 కోట్లు మూడోదఫా నిధులు విడుదలవుతాయని, 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.110 కోట్లు, గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.20 కోట్లు వీఎంసీకి విడుదలవుతాయి.
- క్యాపిటల్ ఖర్చులో రోడ్ డెవలప్‌మెంట్ అండ్ అప్‌గ్రేషన్ రూ.30.50 కోట్లు నిధులు ఖర్చు చేయనుండగా, మూడు సర్కిళ్లలో డివైడర్ల అభివృద్ధికి రూ.3.90 కోట్లు నిధులు కేటాయించారు. ఫుట్పాత్‌లు, టేబుల్ డ్రెయిన్ల అభివృద్ధికి రూ.15.41 కోట్లు, డ్రైనేజీ సంపుల నిర్మాణానికి రూ.5.75 కోట్లు, నీటి సరఫరా నిమిత్తం రూ.14 కోట్లు నిధులు కేటాయింపులు చేశారు.
- అమృత్ పథకం పనులకు రూ.96 కోట్లు, బుడమేరు అభివృద్ధికి రూ.16.81 కోట్లు, కాల్వగట్ల సుందరీకరణకు రూ.5 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 175 కోట్లు, ఫుడ్‌స్ట్రీట్ ఆధునికీకరణకు రూ.1.75 కోట్లు రిటైనింగ్‌వాల్ బ్యూటిఫికేషన్‌కు రూ.36.25కోట్లు, జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.15 కోట్లు నిధులు ఖర్చు చేయనున్నారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధం..



వైఎస్సార్ సీపీ రాష్ట్రంలో, వీఎంసీలో అధికారం చేపట్టాక శరవేగంగా నగరాన్ని అభివృద్ధి చేశామని, టీడీపీ పాలనలో కుంటుపడిన అభివృద్ధి మా పాలనలో పరుగులు తీస్తోంది. నగరాన్ని నలువైపులా సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నాం. మేం చేసిన అభివృద్ధిపై..టీడీపీ నాయకులు చేసిన అవినీతిపై కౌన్సిల్లో చర్చకు సిద్ధామా..? అబద్దాలు, అంకెలగారడీలు టీడీపీ నాయకులకు వెన్నతోపెట్టిన విద్య.

–మల్లాది విష్ణు, సెంట్రల్ ఎమ్మెల్యే

ముస్లింలకు అండగా నిలిచిన సీఎం జగన్


మాట్లాడుతున్న ఆసిఫ్,


హాజరైన ముస్లిం ప్రముఖులు

- వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ ఆసిఫ్
- ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమావేశం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): దేశంలో ఎంతోమంది ముస్లిం మైనార్టీలను ఇబ్బందులకు గురి చేస్తుంటే వారిని అక్కున చేర్చుకొని అండగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ఏపీ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయ కర్త షేక్ ఆసిఫ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ మసీదులు, దర్గాలు, మదరాసాలు, ముస్లిం కార్పొరేటర్లతో ఆసిఫ్ ఆత్మీయ సమావేశాన్ని శనివారం స్థానిక ముసాఫిర్‌ఖాన్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ దేశంలో అట్టడుగు స్థాయిలో ఉన్న వర్గం ముస్లిం మైనార్టీలేనని సచార్ కమిటీ చెప్పిందన్నారు. దానిని గమనంలో ఉంచుకొని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లను కల్పించారన్నారు. దానివలన ముస్లిం పిల్లలు ఇప్పుడిప్పుడే ఉన్నత చదువుల బాట పడుతున్నారన్నారు. దానిని ఓర్వలేక ఆ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు చంద్రబాబునాయుడు వంటి దుర్మార్గులు అనేక కేసులు వేసి, కుట్రలు చేశారన్నారు. వైఎస్సార్ తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి బాటలోనే ముస్లిం పక్షపాతిగా అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకొచ్చారన్నారు. ముఖ్యంగా ముస్లింలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేశారన్నారు. నేడు అనేక మంది ముస్లింలు పలు పదవుల్లో కొనసాగుతున్నారని వివరించారు. నేడు దేశంలో పెద్ద ఎత్తున ముస్లింలపై దాడులు జరుగుతున్నాయన్నారు. అటువంటి శక్తులకు చంద్రబాబునాయుడు ఆయన దత్తపుత్రుడు వత్తాసు పలుకుతున్నారని వివరించారు. వారిని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ గౌస్‌మోహిద్దీన్ మాట్లాడుతూ మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ముస్లిందరూ అండగా ఉండాలని కోరారు. జగన్‌తోనే ముస్లింల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అర్షద్, రెహమతున్నీసా, ఇర్ఫాన్, నాయకులు జీఎంసీ బాషా, బషీర్, అమానుల్లా, అబీద్, అహ్మద్, బాజీబాబా, అన్సారీబేగ్, యునస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌కు ఎన్‌ఎంఎ కృతజ్ఞతలు


మాట్లాడుతున్న డాక్టర్ విజయభాస్కర్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్రంలో అమలులో ఉన్న ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద స్థానంలో ఏపీ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ ఏర్పాటుకు అనుమతి మంజూరు చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి నేషనల్ మెడికల్ అసోసియేషన్ (ఎన్‌ఎంఎ), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి.వి.ఎస్.విజయ భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టం ఆఫ్ మెడిసిన్ యాక్ట్ 2020లో నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రంలో ఆంధ్రా బోర్డు ఫర్ ఆయుర్వేదిక్ అమలులో ఉందన్నారు. దీని స్థానంలో ఏపీ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ ఏర్పాటుకు అనుమతి మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో ఆయుర్వేద వైద్యులకు స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఏర్పాటుకు అవసరమైన విధివిధానాలపై ఇటీవల ఆయుష్ కమిషనర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడంపై ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఆయుష్ వైద్యులను క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం పరిధిలోకి తీసుకురావడం కోసం ఆయుష్ కమిషనర్ ప్రతిపాదనలు పంపారని, అది ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. ఈ రెండు విషయాలు అమలులోకి వచ్చేటట్లు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తరఫున హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ కోరారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ వేముల భాను ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేషనల్ హెల్త్ మిషన్ సహకారంతో నడిపిస్తున్న విలేజ్ క్లినిక్‌లలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్‌గా ఆయుర్వేదిక్ గ్రాడ్యుయేట్స్‌కు అవకాశం కల్పించాలని కోరారు. ఆయుర్వేద అభివృద్ధి, వైద్యుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ఎల్లప్పుడూ నేషనల్ మెడికల్ అసోసియేషన్ సహకరిస్తుందన్నారు. అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి డా.బి. వెంకట రమణ, ఉపాధ్యక్షులు డా.బి.మురళీమోహన్, డా.ఎస్.మురళీధర్, కృష్ణా జిల్లా అధ్యక్షుడు డా.జి.చిన్నరాజు పాల్గొన్నారు.

వాణిజ్య వర్గాలకు అండగా ఉండాలి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగ నగర అధ్యక్షుడిగా నియమితులైన శేగు వెంకటేశ్వర్లును పలువురు సత్కరించి అభినందనలు తెలిపారు. వాసవీ ఫౌండేషన్ చైర్మన్ వీవీకే నరసింహారావు తదితరులు శేగును అభినందించి సత్కరించారు. వాణిజ్య వర్గాలకు అండగా ఉండాలని కోరారు. రానున్న కాలంలో ప్రభుత్వానికి, వ్యాపార వర్గాలకు వారధిగా ఉండాలని కోరారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భవానీపురం(విజయవాడపశ్చిమ): కబేళా విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో 11కేవీ ఊర్మిళా నగర్ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా కొన్ని ప్రాంతాలలో రెండు గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజినీర్ బీవీ సుధాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు ఊర్మిళానగర్, ఏకలవ్య నగర్, నులకపేట, జోజినగర్, చర్చి సెంటర్, పోలేరమ్మ గుడి పరిసర ప్రాంతం, రెడ్డి కాలనీ, సీతారెడ్డి కాలనీలలో కరెంట్ నిలిపివేయనున్నట్లు ఆయన వివరించారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

డిగ్రీ విద్యార్థిని అదృశ్యంపై కేసు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): డిగ్రీ విద్యార్థిని అదృశ్యమైన ఘటనపై కొత్తపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపేట ఆంజనేయవాగు ప్రాంతానికి చెందిన దంపతులకు ఇద్దరు సంతానం. కుమార్తె (19) కేబీఎన్ కాలేజీలో డిగ్రీ చదువుతోంది. శుక్రవారం ఉదయం కాలేజీకి వెళ్లుతున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లింది. మధ్యాహ్నం కాలేజీ సిబ్బంది తండ్రికి ఫోన్ చేసి మీ అమ్మాయి కాలేజీకి రాలేదని చెప్పారు. సాయంత్రం ఇంటికి వచ్చిన కుమార్తెను తల్లి ఎక్కడికి వెళ్లావని ప్రశ్నించింది. కుమార్తె ఇంటిలోకి వెళ్లగా తల్లి సరుకుల కోసం బయటకు వెళ్లింది. అర్ధగంట తర్వాత ఇంటిలో కుమార్తె కనిపించకపోవడంతో ఆందోళన చెంది, పోలీసులకు తల్లి ఫిర్యాదు చేసింది. ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని కొత్తపేట పోలీసులు శనివారం అరెస్టు చేశారు. అతని నుంచి 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. కొత్తూరు తాడేపల్లికి చెందిన మట్టా వెంకటేశ్వరరావు (55) పంజాసెంటర్‌లో మద్యం అక్రమంగా విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో సెక్టార్ ఎస్ఐ దేవసుధా తనిఖీ నిర్వహించి మద్యం విక్రయిస్తున్న వెంకటేశ్వరరావును అరెస్టు చేసి బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

విజయవాడ కల్చరల్: కేంద్ర సాహిత్య అకాడమీ, ఆంధ్ర లయోలా కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 21న లయోలా కళాశాల ఆవరణలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహిస్తునట్లు అకాడమీ కార్యదర్శి కే శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం జరిగే ప్రారంభ సభలో సాహితీవేత్త పాపినేని శివశంకర్, లయోలా కళాశాల ఫాదర్ జీఏపీ కిషోర్, కోలా శేఖర్ పాల్గొంటారు. మాతృభాషా పరిరక్షణ అంశంగా జరిగే సదస్సుకు గారపాటి ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు. అనతరం జరిగే బహుభాషా సమ్మేళనంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు స్వీయకవితా గానం చేస్తారని తెలిపారు.

ఉత్సాహంగా కాన్వకేషన్ డే



భవానీపురం(విజయవాడపశ్చిమ): స్థానిక ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్‌లోని విజయవాడ రవీంద్రభారతి స్కూల్ జాబిల్లి క్యాంపస్‌లో శనివారం సాయంత్రం నిర్వహించిన కాన్వకేషన్ డే, కల్చరల్ ఫెస్ట్ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు ఉత్సాహంగా..ఉల్లాసంగా ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. న్యూరాలజిస్ట్ డాక్టర్ డీ నవ్యశ్రీ మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదలకు చదువుతోపాటు కళలు కూడా దోహదం చేస్తాయన్నారు. పాఠశాల చైర్మన్ వీరమాచనేని వంశీకృష్ణ, అకడమిక్ డైరెక్టర్ వీరమాచనేని శాంతి, స్కూల్ జనరల్ మేనేజర్ రాజేష్, జోనల్ హెడ్స్ సరళ, రమేష్, అకడమిక్ ఆఫీసర్ ప్రియ, స్కూల్ ప్రిన్సిపాల్ సునీత్ విశ్వం పాల్గొన్నారు.

భారతీయ నృత్య సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి


నిర్వాహకుల నుంచి ప్రశంసా పత్రాలను స్వీకరించిన చిన్నారులు

విజయవాడ కల్చరల్: భారతీయ నృత్య సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని సంస్కార భారతి సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ పీవీఎస్ కృష్ణ సూచించారు. భరతముని జయంతి సందర్భంగా సంస్కార భారతి, సుమధుర కళానికేతన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే రాష్ట్రస్థాయి శాస్త్రీయ నృత్య పోటీలను గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానందం కళా వేదిక మీద శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలోని ప్రతిభను గుర్తించి వారికి వేదిక కల్పించడానికి సంస్కార భారతి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రెండు రోజులపాటు కూచిపూడి, భరతనాట్యం, జానపద అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆదివారం జరిగే కార్యక్రమంలో విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. సంస్థ క్రియాశీలక బాధ్యుడు సాయిశంకర్ మాట్లాడుతూ కౌతా పూర్ణానందం కళా వేదికతోపాటు, ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ నృత్య సంగీత కళాశాల, అయోధ్యనగర్‌లోని హైందవిలో కళాకారుల సౌలభ్యం మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్కార భారతి ప్రాంత కార్యదర్శి దర్భా శ్రీనివాస్ 100 మంది చిన్నారులతో సోలో అంశాలను ప్రదర్శించారు. నిర్వాహకులు వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. న్యాయనిర్ణేతలుగా భాగవతుల వెంకట్రామశర్మ, ఉమామహేశ్వర పాత్రుడు, పద్మశ్రీ హేమంత్, వై అనురాధ, తులసీకృష్ణ, డాక్టర్ సీ ఉమామాధవి, అపర్ణాప్రసాద్, సంతోష్, భాగవతుల శైలజ వ్యవహరించారు.

విదేశీ సిగరెట్లు స్వాధీనం


పడమట(విజయవాడ తూర్పు): విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు విజయవాడలో విదేశీ సిగరెట్లు దందాను శనివారం అడ్డుకున్నారు. ఆటోనగర్‌లోని ఓ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు కంపెనీలో నిల్వ చేసిన రూ.10 లక్షలు విలువ చేసే సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సిగరెట్లను పడమట పోలీస్ స్టేషనుకు తరలించారు. సీజ్ చేసిన సిగరెట్లు ప్రస్తుతం తమ పోలీస్ స్టేషన్ లోనే ఉన్నట్లు పటమట పోలీస్ స్టేషన్ సీఐ మోహన్‌రెడ్డి తెలిపారు.

వైభవంగా దాసాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట


ఆలయంలో ప్రత్యేక పూజలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కొత్తపేట కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రాంగణంలోని దాసాంజనేయస్వామి దేవస్థానంలో విగ్రహ పునఃప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం శనివారం వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక యజ్ఞశాలలో ఉత్సవానికి సంబంధించి పలు ప్రత్యేక వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోనూ పలు విశేష వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం గోపూజ, గణపతిపూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాశన, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం, అఖండస్థాపన, అంకురారోపణ, మండపారాధన, వాస్తు పర్యగ్నికరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం అగ్నిప్రతిష్ఠాపన, లక్ష్మీగణపతి హోమం, మూలమంత్రి హోమాలు, మంటప దేవతా హోమాలు, జలాధివాసం, తదతర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు తొమ్మండ్రు శేషయ్య, తూనికుంట్ల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

పగటి వేషగాళ్లను తరిమికొట్టాలి


ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఆసిఫ్

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): రానున్న ఎన్నికల్లో మరోసారి ప్రజలను మోసం చేయటానికి అనేక మంది పగటి వేషగాళ్లు వస్తున్నారని, వారిని తరిమికొట్టాలని ఏపీ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త షేక్ ఆసిఫ్ అన్నారు. గడప గడపకు మన ఆసిఫ్ కార్యక్రమంలో భాగంగా 37వ డివిజన్ కార్పొరేటర్ మండేపూడి ఛటర్జీ ఆధ్వర్యంలో పాతబస్తీలోని 37వ డివిజన్ కందుల వారివీధి తదితర వాణిజ్య ప్రాంతాల్లో ఆసిఫ్ ఇతర నాయకులు శనివారం సాయంత్రం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికల్లో ఆరు వందల హామీలిచ్చి అధికారాన్ని చేపట్టి ప్రజలను నిలువన మోసం చేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంనిచేసుకుంటామని చెబుతున్నారన్నారు.ఏపీ జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, ఏపీ ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండి పుణ్యశీల, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జమలపూర్ణమ్మ, కార్పొరేటర్లు చైతన్యరెడ్డి, నరేంద్ర, శరత్, బుదాల శ్రీనివాసరావు, జిలానీ, రాఘవ, సురేష్, గ్రంధి రమేష్ పాల్గొన్నారు.

ఏడు కేజీల గంజాయి స్వాధీనం

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): గంజాయి బ్యాగు తో ప్రయాణిస్తున్న యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. జీఆర్‌పీ సీఐ పి.శ్రీనివాస్, ఆర్‌పీఎఫ్ సీఐ టి.చంద్రశేఖర్‌రెడ్డి, సిబ్బందితో 6వ నంబర్ ప్లాట్‌ఫాం పై ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీ నిర్వహించారు. జనరల్‌కోచ్‌లో ప్రయాణిస్తున్న ఒంగోలుకు చెందిన లక్ష్మీ నారాయణ (27)అనే యువకుడి బ్యాగు ను తని ఖీ చేయగా 7 కేజీల గంజాయి లభ్యమైంది. గంజాయి నిస్వాధీనం చేసుకుని, నిందితుడిని అరెస్టు చేశారు.

చిన్నారి వైద్యానికి పోలీసుల సాయం




భవానీపురం(విజయవాడపశ్చిమ): ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ ఆంధ్ర హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న రెండేళ్ల చిన్నారి లాలిత్య వైద్యం ఖర్చుల నిమిత్తం దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీస్ తరుపున రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గుణదలలో నివసించే లాలిత్యకు తండ్రి లేకపోవడంతో తల్లి వినీత కుమార్తె ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్య విషయమై దీవెన ఫౌండేషన్ సభ్యులను ఆశ్రయించింది. స్పందించిన గ్రూప్ సభ్యులు సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కోమాకుల శివాజీ, ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు నాగరాజు (హెడ్‌కానిస్టేబుల్), కంభంపాటి షైన్ ఎంటర్ ప్రైజస్ అన్నపూర్ణ, ట్రాఫిక్ కానిస్టేబుల్ నాగేంద్ర బాబు శనివారం హాస్పటల్‌కు వెళ్లి సాయం అందజేశారు.

నేడు రామరాజ భూషణుని విగ్రహావిష్కరణ

ఎన్టీఆర్ జిల్లా భట్టరాజు సంఘం అధ్యక్షుడు పోరంకి శ్రీనివాస రాజు

భవానీపురం(విజయవాడపశ్చిమ): శ్రీరామరాజ భూషణ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ 40వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంగీత, సాహితీ భూషణుడు రామరాజ భూషణుని (భట్టుమూర్తి) కాంశ్య విగ్రహాన్ని ఏపీ భట్టరాజు కార్పొరేషన్ చైర్‌పర్సన్ కూరపాటి గీతాంజలి ఆదివారం ఉదయం 10.42 గంటలకు ఆవిష్కరించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా భట్టరాజు సంఘం అధ్యక్షుడు పోరంకి శ్రీనివాస రాజు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం కళాక్షేత్రం ఆడిటోరియంలో ట్రస్ట్ చైర్మన్, ఆంధ్ర ప్రదేశ్ భట్టరాజు సంఘం అధ్యక్షుడు కూరపాటి కోటంరాజు ఆధ్వర్యంలో నిర్వహించే సభా కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, సాహితీ ప్రియులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సేవా అవార్డులు, మెరిట్ విద్యార్థులకు పారితోషకం ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. భట్టరాజు సంఘీయులు పెద్ద ఎత్తున హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

బాలికలకు చట్టాలపై అవగాహన



లబ్బీపేట(విజయవాడతూర్పు): పిల్లలను శారీరకంగా, మానసికంగా వేధించిన వారిపై ప్రభుత్వం చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటుందని శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు అవగాహన కలిగించారు. పటమటలంకలోని కొమ్మా సీతారామయ్య జిల్లా పరిషత్ పాఠశాలలోని బాలికలకు శనివారం గుడ్ టచ్–బ్యాడ్‌టచ్‌పై, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోక్సో చట్టం అనేది లైంగిక నేరాల నుంచి చిన్నారులకి రక్షణ కలిగిస్తుందన్నారు. ఈ చట్టంలో బాలికలను వేధించిన వారికి కఠిన శిక్షలు విధిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శరత్‌చంద్ర అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ తోట శరత్‌చంద్ర మాట్లాడుతూ మా వద్ద ఇంటర్, డిగ్రీతో పాటు సివిల్స్, సీఎల్‌ఏటీ, ఎన్‌డీఏ, సీయూఇటీ వంటి శిక్షణ తీసుకునే విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉంటుందన్నారు. దీంతో వారు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి అక్కడి బాలికలకు అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు.

క్వార్ట్జ్ రన్నింగ్ ఫ్యాక్టరీ అమ్మబడును

ప్రకాశం జిల్లాలో హైవే పక్కన రెండు ఎకరాల స్థలము **క్వార్ట్జ్ మైన్:** 3.8 హెక్టార్లు
బాల్ మిల్స్ : 2 (100 మెష్ నుండి 400 మెష్ వరకు)
గ్రిట్ మిల్ (VSI):0.1 mm నుండి 2.6 mm వరకు
colour Sorter: 3 టన్స్ / గంట
[Imported Machine]
పూర్తి వివరములకు **6303406336**

ఇండియన్ బ్యాంక్ | ALLAHABAD
మొఘల్‌రాజపురం బ్రాంచ్, డీ.నెం. 40-9-32, ఆచార్య రంగా నగర్, వెలంద విద్యానికేతన్ ఎదురు, బెంజిసర్కిల్ దగ్గర, విజయవాడ-520010

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
APPENDIX- IV-A" [See proviso to rule 6(2) & 8 (6)]

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ బ్యాంక్ వారికి 1) శ్రీ ముద్రబోలు గౌతమ్ బాబు, తండ్రి : కృష్ణమూర్తి, డీ.నెం. 32-1-1/ఎ, గాంధీబొమ్మల రోడ్డు, ప్రజాశక్తి నగర్, మొఘల్‌రాజపురం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఏపి - 520010. 2) శ్రీమతి ముద్రబోలు వెంకట కనక అంజనేయ లక్ష్మి, భర్త : ముద్రబోలు గౌతమ్ బాబు, డి.నెం. 32-1-1/ఎ, గాంధీబొమ్మల రోడ్డు, ప్రజాశక్తి నగర్, మొఘల్‌రాజపురం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఏపి - 520010. వారు ది. 16-11-2021 నాటికి [illegible] రూ. 8,33,637/- [illegible] 21-03-2024 [illegible]

స్థిరాస్తి వివరములు

[illegible] కృష్ణా జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ, ప్రజాశక్తి నగర్, కొత్త అసెస్‌మెంట్ నెం. 209344, పాత అసెస్‌మెంట్ నెం. 25118బి, బ్లాక్ నెం. 18, మున్సిపల్ వార్డు నెం. 9, డోర్ నెం. 32-1-1 [illegible] **హద్దులు : తూర్పు :** [illegible] **దక్షిణం :** మున్సిపల్ రోడ్డు. **పడమర :** మున్సిపల్ రోడ్డు. **ఉత్తరం :** [illegible]

[illegible] : లేవు	రిజర్వుధర : రూ. 35,91,000/-
ధరావత్తు : 3,59,000/-	బిడ్ పెంపుదల మొత్తం : 20,000/-
ఈ-వేలం తేదీ మరియు సమయం : 21-03-2024 - ఉ. 11 గం. నుండి [illegible]	
గమనిక : [illegible]	
[illegible] : ది. 20-03-2024, సా. 5.00 గం. వరకు	
ప్రాపర్టీ ఐడి నెం. : IDIB6676042960	

Prior Encumbrances known to the bank over the property : NIL
[illegible] MSTC Ltd [illegible] (www.mstcecommerce.com) [illegible] MSTC [illegible] 033-22901004 [illegible] MSTC Ltd Mail ID : ibapiop@mstcecommerce.com [illegible] EMD [illegible] Email ID : ibapifin@mstcecommerce.com [illegible]

** [illegible] MSTC [illegible] (http://ibapi.in) [illegible] : 225-సి, ఎ.జె.సి. బోస్ రోడ్డు, కలకత్తా - 700 020. [illegible] : MSTC లిమిటెడ్, 1వ అంతస్తు, [illegible] విజయవాడ - 520008. ఇ-మెయిల్ : gnjaykumar@ mstcindia.co.in ఫోన్ : నెం. 0866-2581331. [illegible] : IBAPI.in [illegible] : 011-41106131 [illegible]

తేది : 16-02-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ ఇండియన్ బ్యాంక్

ప్రకటన